క్లుప్తంగా

నిబంధనలు పాటించాలి

ఆదిలాబాద్‌టౌన్: రోడ్డు నిబంధనలు పాటిస్తేనే ప్రమాదాలను అరికట్టవచ్చని రవాణశాఖ అధికారి మనోహర్ అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని బుధవారం జిల్లా కేంద్రంలోని రవాణశాఖ కార్యాలయంలో అవగాహన కల్పించారు. చిన్నపాటి తప్పిదాలతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, దీంతో కుటుంబసభ్యులు రోడ్డున పడాల్సిన దుస్థితి నెలకొందన్నారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

బహుమతులు ప్రదానం

నార్నూర్: పుష్య పౌర్ణిమ తొడసం వంశస్తుల మహాపూజతో ప్రారంభమైన ఖందేవ్ జాతర సందర్భంగా నిర్వహించిన క్రీడ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బుధవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బహుమతులు ప్రదానం చేశారు. విజేతగా నిలిచిన ఆదిలాబాద్ మండలం కేబీ కాలనీ జట్టుకు రూ. 11000, గాదిగూడ మండలంలోని సావురి గ్రామానికి రన్నరప్‌గా రూ. 7000లు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యుడు నాగోరావు తొడసం, మాజీ సర్పంచ్ ఊర్వేత రూప్‌దేవ్, ఆలయ పూజారి ఆనందరావు, వైస్ ఎంపీపీ జాదవ్ చంద్రశేఖర్, పూసం ఈశ్రు పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక

గుడిహత్నూర్: మండల కేంద్రంలో పురాతన శివాలయంలో బుధవారం నిర్వహించిన విశ్వ హిందూ పరిషత్ సమావేశంలో వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు బోండ్ల నారాయణ సమక్షంలో గుడిహత్నూర్, ఇంద్రవెల్లి మండలాల ప్రఖండ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన ప్రఖండ కమిటీ అధ్యక్షుడిగా డాశే వినోద్, ఉపాధ్యక్షుడిగా పడువాల్ నానక్‌రాం, ముండే గంగాధర్, కార్యదర్శిగా ముండే మాధవ్, సహాయ కార్యదర్శిగా సర్వే జగదీష్, గుట్టే వికాస్, కదం దీపక్, ముండే తిరుపతి, గోరక్షక్ ప్రముఖ్‌గా పవార్ పరుశురాం, సహ ప్రముఖ్‌గా పూరి సంజీవ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మరమ్మతులు చేపట్టాలి

నార్నూర్: మండలం నుంచి మహాగావ్ వెళ్లే రోడ్డు అధ్వానంగా మారిందని వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని నంగారభేరి జిల్లా అధ్యక్షుడు జాదవ్ సంజీవ్‌నాయక్ ఆర్అండ్‌బీ ఎస్ఈ బానోత్ రాజేందర్‌నాయక్‌ను బుధవారం విన్నవించారు. ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన గ్రామాలకు సరైనా రోడ్డు సౌకర్యం లేదన్నారు. కార్యక్రమంలో నాయకులు దత్తరాం, జాదవ్ సూరజ్‌సింగ్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకొని.. పరిష్కరించి

ఉట్నూర్‌రూరల్: మార్నింగ్ వాక్‌లో భాగంగా ఉదయాన్నే కాలనీల్లో తిరుగుతూ సమస్యలు తెలుపుకుంటూ పరిష్కరించే దిశగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అడుగులు వేస్తున్నారు. గత కొద్ది రోజుల కిందట పాత ఉట్నూర్ సాయినగర్ కాలనీల్లో సమస్యలు తెలుసుకున్నారు. సీసీరోడ్లు, డ్రెయినేజీలు లేవని కాలనీవాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీంతో బుధవారం నిర్మాణ పనులను ప్రారంభించారు. కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

ఇచ్చోడ: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిరిచెల్మ పంచాయతీ ప్రత్యేకాధికారి డిప్యూటీ తహసీల్దార్ జాదవ్ రామారావు అన్నారు. బుధవారం మండలంలోని సిరిచెల్మ, బావోజిపెట్, కేశవపట్నం, గుండాల గ్రామాల్లో పర్యటించి పారిశుధ్యంపై అవగాహన కల్పించారు. చెత్తను రోడ్లపై వేస్తే రూ. 500 జరిమానా విధిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వైద్య శిబిరం

ఇచ్చోడ: మండలంలోని దుబార్‌పేట్‌లో బుధవారం ఇచ్చోడ వైద్యాధికారి సాగర్ ఆధ్వర్యంలో పీఎం జన్‌మన్ వైద్య శిబిరం నిర్వహించారు. బీపీ, షుగర్, క్యాన్సర్, లెప్రసీ వైద్య నిర్ధారణ పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు సుధా, పద్మ, ఐటీ మౌనికలు పాల్గొన్నారు. గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో 26 మంది విద్యార్థులు వైద్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రారంభమైన 'పోణ్ సే ప్రసాద్'

నేరడిగొండ: మండల కేంద్రంలోని మథురనగర్ కాలనీలో మథుర కులస్తులు పోణ్‌సే ప్రసాద్ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. అడవి నుంచి తీసుకొచ్చిన నాలుగు జతల సరిసమానమైన కట్టెలతో దుప్పటి వలే ఉన్న వస్త్రాన్ని పైకప్పులా చేసి గుదారం తాత్కాలికంగా ఏర్పాటు చేశారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన మథుర కులస్తులు పల్లాను నిర్మించారు. పల్లాలో దేవుని ఫొటో ఉంచి పవిత్ర స్థలంగా భావిస్తారు. గురువారం పురుషులు, మహిళలు వేర్వేరుగా సాంప్రదాయ నృత్యం చేస్తూ పండగా వాతావరణంలో మహా ప్రసాదాన్ని స్వీకరించనున్నట్లు కుల పెద్దలు తెలిపారు. ప్రసాదాన్ని మాల్ పూజగా పిలుస్తారు. శుక్రవారం ముగింపు రోజు పల్లాను విడిచి అన్నదాన కార్యక్రమంతో ముగిస్తారు.

అలరించిన 'వీడ్కోలు'


బోథ్: నృత్యం చేస్తున్న విద్యార్థినులు

నేరడిగొండ మండల కేంద్రంలోని కస్తూరిబా విద్యాలయంలో, బోథ్ మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలలో, తాంసి మండల కేంద్రంలోని కేజీబీవీ బుధవారం నిర్వహించిన వీడ్కోలు వేడుకలు అలరించాయి. విద్యార్థినులు సినిమా పాటలకు చేసిన నృత్యం ఆకట్టుకుంది. వారి కేరింతలతో పాఠశాలల్లో సందడి వాతావరణం నెలకొంది. మాస్ పాటలకు స్టెప్పులు వేసి ఆకట్టుకున్నారు. నేరడిగొండలో బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ పాల్గొని మాట్లాడారు. చదువుతోనే సమాజంలో గుర్తింపు ఉంటుందని, కష్టపడి చదివి ఉన్నతంగా ఎదగాలన్నారు. తాంసిలో సెక్టోరియల్ అధికారి ఉదయశ్రీ మాట్లాడుతూ.. విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలని, విద్యతో పాటు క్రీడల్లో రాణించి ప్రతిభ కనబర్చాలని సూచించారు.

– నేరడిగొండ, బోథ్, తాంసి


తాంసి కేజీబీవీలో..


నేరడిగొండ: నృత్యం చేస్తున్న విద్యార్థినులు

బాల్క సుమన్‌కు మతిభ్రమించింది

● మాజీ ఎమ్మెల్యే రేఖానాయక్

తలమడుగు: చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పదవి కోల్పోవడంతో మతిభ్రమించిందని ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే రేఖానాయక్ అన్నారు. బుధవారం సుంకిడి గ్రామంలో బాల్క సుమన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం ఉంగం గ్రామంలో నిర్వహించిన సమావేశం మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డిపై చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేక కొంతమందికి పిచ్చెక్కుతుందన్నారు. కాంగ్రెస్ బోథ్ నియోజవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్. తలమడుగు జెడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి, ఎంపీపీ కల్యాణ లక్ష్మి, రాజేశ్వర్, ప్రకాష్‌రావు, బాబాన్న, రఫిక్, వెంకన్నయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

బోథ్: సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిష్టిబొమ్మను కాంగ్రెస్ నాయకులు బుధవారం దహనం చేశారు. బోథ్ మండల కేంద్రంతో పాటు, సొనాల, పొచ్చెర గ్రామాల్లో బాల్క సుమన్ చిత్రపటానికి చెప్పుల దండ వేసి, ఊరేగించారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు గుడాల అనీష్, గుడాల శేఖర్, మహేష్, రాథోడ్ బలరాం, పోశెట్టి, పసుల చంటి, రాజు రెడ్డి, మహేందర్, శ్రీకాంత్ రెడ్డి, అనిల్ రెడ్డి, విలాస్ రెడ్డి, లక్ష్మణ్, ప్రభాకర్ పాల్గొన్నారు.

బేల: మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిష్టిబొమ్మను మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై బుధవారం కాంగ్రెస్ నాయకులు దహనం చేశారు. అనంతరం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో బాల్క సుమన్‌పై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఫైజుల్లాఖాన్, సామ రూపేష్‌రెడ్డి, నాక్లే రాందాస్, వామన్ వాంఖడే, గుండవార్ సంజయ్, మినక సుధాంరెడ్డి, కన్య రాజు, బొక్రే శంకర్ పాల్గొన్నారు.


తలమడుగు: ఆందోళన చేస్తున్న నాయకులు


బోథ్: దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు


బేలలో..

రమాబాయికి ఘన నివాళి


గుడిహత్నూర్: నివాళులర్పిస్తున్న బ్రహ్మానంద్


నార్నూర్: నివాళులర్పిస్తున్న నాయకులు

గుడిహత్నూర్: రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సతీమణి రమాబాయి అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం స్థానిక జైభీం నగర్‌లోని బుద్ధవిహార్‌లో జరుపుకున్నారు. బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి, బుద్ధ విహార్ వద్ద రమాబాయికి మాజీ జెడ్పీటీసీ మాధవ్ మస్కే పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామీణ బ్యాంకు ఆవరణలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పతంగే బ్రహ్మానంద్ నివాళులర్పించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ భరత్, సుభాష్, జితేందర్, కేంద్రే లక్ష్మణ్, మాధవ్ ససానే, గోవింద్ బుద్దే, కిషన్ బుద్దే, కుశాల్, శంకర్ పాల్గొన్నారు.

నార్నూర్: దేశంలోనే గొప్ప త్యాగశీలి మాత రమాబాయి అని తాజా మాజీ సర్పంచ్ బానోత్ గజానంద్ నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద రమాబాయి జయంతిని నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ చేసిన ప్రతీ పోరాటంలో రమాబాయి సహకారం మరువలేనిదన్నారు. కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ సురేశ్ ఆడే, డైరెక్టర్ కాంతారావు దుర్గే, ఏఎంసీ వైస్ చైర్మన్ తొడసం నాగోరావ్, లోఖండే దేవురావ్, లోఖండే చంద్రశేఖర్, శాంతరావ్, రమేశ్, కోర్రల మహేందర్ పాల్గొన్నారు.

ఉట్నూర్‌రూరల్: రమాబాయి అంబేద్కర్ జయంతిని శ్యాంపూర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు మల్లిక, జగదీశ్, సంఘం నాయకులు సుధాకర్, రాజేశ్వర్, దాసరి అరుణ్, రాజ్‌కుమార్, సంజయ్, అంజన్న, రాములు పాల్గొన్నారు.

బోథ్: సొనాల గ్రామంలో రమాబాయి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ అమృత్‌రావు పాటిల్, తిరుమల్ పాటిల్, లక్ష్మి చక్రవర్తి, ప్రేమల, మునేశ్వర్ సోమన్న, సంతోష్, దేవ్‌రావ్, లక్ష్మణ్, భీంరావ్, శ్యాం రావ్ పాల్గొన్నారు.

భద్రతపై ప్రయాణికులకు అవగాహన

గుడిహత్నూర్: రోడ్డు భద్రతతో పాటు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులకు పలు అంశాలపై ఆర్టీసీ ఏడీసీటీ ప్రేంసింగ్ స్థానిక బస్టాండ్ వద్ద అవగాహన కల్పించారు. రోడ్డుపై ప్రయాణించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. మోటార్ సైక్లిస్టులు హెల్మెట్ లేని ప్రయాణం చేయకూడదన్నారు. మహాలక్ష్మి పథకం కింద ఉచిత ప్రయాణం చేసే మహిళలు తప్పనిసరిగా ఒరిజినల్ ఆధార్ కార్డు, ప్రభుత్వం సూచించిన గుర్తింపు కార్డు తీసుకెళ్లాలని సూచించారు. నాగోబా, సమ్మక్క జాతరకు సైతం మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. బస్టాండ్ కంట్రోలర్ భాగ్యవతి, విలేజ్ బస్ ఆఫీసర్ సతీష్, తదితరులు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న ఆర్టీసీ అధికారులు

పత్తాలేని పేషెంట్ కేర్ సిబ్బంది


అత్యవసర సమయంలో జిల్లా కేంద్రంలోని రిమ్స్ ప్రధాన ఆస్పత్రికి వచ్చే రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పేషెంట్ కేర్ సిబ్బంది, వీల్‌చైర్ అందుబాటులో లేక కుటుంబసభ్యులే వైద్యుడి దగ్గరికి తీసుకెళ్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. - సాక్షి, ఫొటోగ్రాఫర్

నేడు రౌండ్‌టేబుల్ సమావేశం

ఆదిలాబాద్‌రూరల్: జిల్లా కేంద్రంలోని పాత అంబేద్కర్ భవనంలో గురువారం మధ్యాహ్నం 12 గంటలకు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు కుంరం సూరు యువసేన జిల్లా అధ్యక్షుడు కుమ్రం రాజు ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశంలో ఆదిమ కొలాం గిరిజన సమస్యలపై చర్చించడం జరుగుతుందన్నారు.

10న పూర్వ విద్యార్థుల సమావేశం

ఆదిలాబాద్‌టౌన్: ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో ఈనెల 10న పూర్వ విద్యార్థుల సమావేశం నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, కార్యదర్శి వెంకట్, సమన్వయకర్త ప్రతాప్ సింగ్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాల అభివృద్ధిపై చర్చించడం జరుగుతుందన్నారు. పూర్వ విద్యార్థులందరూ హాజరు కావాలని కోరారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ

బేల: మండలంలోని సాంగ్వి(జి) గ్రామంలో బుధవారం ఆదివాసీలు జై పెర్సపేన్ ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి కొరంగే యశ్వంత్‌రావు పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామపటేల్ యేర్మ షేకు పటేల్, యేర్మ వంశస్తులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

విరాళం అందజేత

జైనథ్: మండలంలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అలిశెట్టి నారాయణ కుమారుడు అలిశెట్టి కృష్ణ కుమార్ రూ. 80 వేల విరాళం అందజేశారు. గ్రామంలో నిర్మిస్తున్న రామాలయం ధ్వజస్తంభం కోసం తన వంతుగా సాయం అందించినట్లు తెలిపారు. బుధవారం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు హైదరాబాద్‌లోని ఆయన నివాసానికి వెళ్లి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు అడప తిరుపతి, కల్చాప్ రెడ్డి, గాజంగుల స్వామి, అలిశెట్టి ప్రమోద్ కుమార్, పరాతే వసంతరావ్, భగత్ గౌతమ్ పాల్గొన్నారు.

సన్మానం

నేరడిగొండ: సర్పంచ్‌తో పాటు పాలకవర్గ సభ్యులను వడూర్ గ్రామస్తులు బుధవారం రైతువేదిక ఘనంగా సన్మానించారు. తాజామాజీ సర్పంచ్ గాదె సమత, ఉప సర్పంచ్ షేక్ ఫయ్యాజ్, సభ్యులను సత్కరించారు. గడిచిన ఐదేళ్లలో గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని కొనియాడారు. గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

గుబిడికి బస్సు సర్వీస్ ప్రారంభం

తాంసి: భీంపూర్ మండలంలోని గుబిడి గ్రామానికి ఆర్టీసీ అధికారులు బస్సు సర్వీస్‌ను బుధవారం ప్రారంభించారు. వర్షాకాలంలో రోడ్డు బురదమయం కావడంతో గ్రామానికి జిల్లా కేంద్రం నుంచి బస్సు సర్వీస్‌ను అధికారులు నిలిపివేశారు. గత వారం రోజుల క్రితం గ్రామస్తులు కలిసికట్టుగా శ్రమదానం చేసి గుంతలుగా మారిన రోడ్డును బాగు చేసుకున్నారు. దీంతో అధికారులు బస్సు సౌకర్యం కల్పించారు. గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ.. ఆర్టీసీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.


బస్సు ఎక్కుతున్న గ్రామస్తులు

ఆధ్యాత్మిక మార్గంలో నడవాలి

● బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్


పూజలు చేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌జాదవ్

ఇచ్చోడ: ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక మార్గంలో నడవాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ అన్నారు. బుధవారం మండలంలోని కోకస్‌మన్నూర్‌లో శబరిమాత ఆశ్రమంలో వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. శబరి మాత ఆశ్రమల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో పంచాయతీ ప్రత్యేకాధికారి తహసీల్దార్ తుకారాం, మాజీ సర్పంచ్ బత్తుల గంగారాం, గ్రామస్తులు నరాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తా

ఇచ్చోడ: అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రెడ్డి కాలనీ, సుభాష్‌నగర్ కాలనీలో రూ. 20 లక్షలతో నిర్మించనున్న సీసీరోడ్డు పనులను ప్రారంభించారు. గత సంవత్సరాల్లో బీఆర్ఎస్ హయాంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ నిమ్మల ప్రీతంరెడ్డి, వైస్ ఎంపీపీ కమలజల్లైజాకు, మండల కన్వీనర్ ఏనుగు కృష్ణారెడ్డి, చౌహన్ సునీత, లోక శిరీష్‌రెడ్డి, శివకుమార్‌రెడ్డి, జాహెద్, గాడ్గే సుభాస్, పురుషోత్తంరెడ్డి పాల్గొన్నారు.

తలమడుగు: సుంకిడి అయ్యప్ప హరిహర క్షేత్రాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. బుధవారం మండలంలోని సుంకిడి అయ్యప్ప ఆలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కుచులపూర్ మాజీ సర్పంచ్ ప్రభ దేవురావు, సుంకిడి మాజీ సర్పంచ్ మహేందర్ యాదవ్, తోట వెంకటేష్, అభిరామ్ రెడ్డి, కేదరేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి సునీత రెడ్డి, మగ్గిడి ప్రకాష్ పాల్గొన్నారు.

పరామర్శ

బోథ్: మండలంలోని ఘన్‌పూర్ గ్రామానికి చెందిన రిటైర్డ్ వీఆర్వో భగవాన్ దాస్ సతీమణి పార్వతిబాయి, సొనాల గ్రామానికి చెందిన భూమాబాయి ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబాలను బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

బాధ్యతలు స్వీకరించిన ప్రత్యేకాధికారులు

నేరడిగొండ: సర్పంచుల పదవీ కాలం పూర్తి కావడంతో గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక పాలన ప్రారంభమైంది. ఇందులో భాగంగా వడూర్ గ్రామానికి ప్రత్యేకాధికారిగా నియమితులైన తహసీల్దార్ సంతోష్ రెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఆయనను గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. గ్రామస్తుల సహకారంతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

బోథ్: మండలంలోని 33 గ్రామ పంచాయతీ పరిధిలో బుధవారం ప్రత్యేకాధికారులు బాధ్యతలు స్వీకరించారు. బోథ్, కనుగుట్ట, నాగాపూర్, చింతలబోరి, దేవుల్‌నాయక్ తండా గ్రామాలకు ఎంపీడీవో సుశీల్‌రెడ్డి, అందూర్, కరత్వాడ, మందబోగడ, నక్కలవాడ, పట్నాపూర్ గ్రామాలకు వ్యవసాయాధికారి వెండి విశ్వామిత్ర, బాబెర, చింతగూడ, కంటిగాం, లంబాడాతండా, మర్లపెల్లి, నిగిని, సొనాల గ్రామ పంచాయతీలకు ఎంపీవో మహేందర్‌రెడ్డి, బిర్లగొంది, ధన్నూర్(బి), కుచులపూర్, పిప్పల్‌ధరి గ్రామ పంచాయతీలకు తహసీల్దార్ సుభాష్ చందర్, కౌఠ(కె), పొచ్చెర, సాకెర పంచాయతీలకు మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ రాజేశ్వర్, కౌఠ(బి), పార్డి(కె), సాంగ్వి పంచాయతీలకు డిప్యూటీ తహసీల్దార్ సూరజ్, వజ్జర్, కేశవ్‌గూడలకు కోఆపరేటివ్ అసిస్టెంట్ రిజిస్టర్ అరుణ, ఘన్‌పూర్, గుర్రాలతండా, గుట్టపక్కతండా పంచాయతీలకు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ కల్యాణ్ చక్రవర్తిలను ప్రభుత్వం ప్రత్యేకాధికారులుగా నియమించింది.


తహసీల్దార్ సంతోష్ రెడ్డిని సన్మానిస్తున్న గ్రామస్తులు

గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యం

తలమడుగు: గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యమని డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కజ్జర్ల, రుయ్యాడి, ఖోడద్, ఉండం గ్రామాల్లో ఉపాధిహామీతో చేపడుతున్న సీసీ రోడ్ల నిర్మాణానికి గోక గణేశ్‌రెడ్డితో కలిసి భూమిపూజ చేశారు. బోథ్ నియోజకవర్గానికి 7కోట్లు మంజూరైనట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదని మండిపడ్డారు. ఉపాధిహామీ నిధులతో గ్రామాల్లో పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో బోథ్ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఆడే గజేందర్, జెడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి, ఎంపీపీ కల్యాణం లక్ష్మి రాజేశ్వర్, బాబన్నా, ప్రకాష్, రావు, రమేశ్‌రెడ్డి, వెంకన్న యాదవ్, కమలాకర్, సోమన్న, అశోక్, రఫీక్, గంగారాం పాల్గొన్నారు.


భూమిపూజ చేస్తున్న అడ్డి భోజారెడ్డి, జెడ్పీటీసీ

'గావ్ చలో అభియాన్' విజయవంతం చేయండి

ఉట్నూర్‌రూరల్: బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించే గావ్ చలో అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా పరిషత్ చైర్మన్ రాథోడ్ జనార్దన్ అన్నారు. బుధవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని తిరుమల ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన గావ్ చలో, ఘర్ చలో కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గడిచిన పదేళ్లలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిర్ణయాలు, సంక్షేమ పథకాలు, చట్టాలను ప్రజలకు వివరించాలన్నారు. మళ్లీ ప్రధానిగా మోదీని ప్రజలు చూడాలనుకుంటున్నారని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పతంగి బ్రహ్మానంద్, జిల్లా కన్వీనర్ గటిక క్రాంతి కుమార్, కొలిపాక రాజశేఖర్, మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్, నాయకులు మహేందర్, నంది రెడ్డి, కొండేరి రమేశ్, శ్రీరాంనాయక్, విజయ్, మోహన్, అగర్వాల్, లింగాగౌడ్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జెడ్పీచైర్మన్ జనార్దన్